జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | శనివారం 2 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 279 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

దైవదర్శన ముగించుకుని ఇంటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదం

తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

ఆరుగురు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**రాజేంద్రనగర్, మే 01 (ప్రజా జ్యోతి)** యాదగిరిగుట్ట దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా లారీని కారు ఢీకొని ఆరుగురు మృతి చెందిన ఘటన శంషాబాద్ మండల తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డుపై చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సనత్ నగర్ నుండి బొబ్బిలి శివకుమార్ తన వ్యాగనర్ కారు (టూ 23 ఖీ 2298) కారులో తన కుటుంబ సభ్యులు బొల్లి లావణ్య, బొల్లి రిషిత, కొడెం శ్రీనివాస్, కృష్ణ చంద్ర, కోడెం మాధవ్, శ్వేత మొత్తం 7 మంది యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుని తిరిగి సనత్ నగర్ వస్తుండగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న (ఊ్రా 39 ఖఎ 0909) లారీని అతివేగంగా ఢీకొట్టడంతో లారీ కిందికి కారు దూసుకెళ్లి కారు పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో కారులో ఉన్న ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా, ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా హాస్పిటల్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ రోడ్డు ప్రమాదాన్ని కారణం అతివేగం, డ్రైవింగ్ నిర్లక్ష్యం వల్లే జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## కార్మికుల హక్కుల రాట ఉద్యమమే మే డే

**- సంబు ప్రభాకర్**



**మేడ్చల్, మే 1 (ప్రజాజ్యోతి):** మేడే ఒక చారిత్రాత్మక దినం మని కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి ప్రపంచవ్యాప్తంగా కార్మిక లోకానికి కొత్త వెలుగులు అందించిన రోజు అని బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ ఇండస్ట్రియల్ లో బి ఆర్ టి యు ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా తెలంగాణ భవన్ లో జరిగిన మేడే వేడుకల్లో కేటీఆర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజుల తరబడి దోసుకుంటున్న సమయంలో మేము మనుషులమే ఈ చాకిరీ మేము చేయలేము అంటూ పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా వదిలి కార్మికులోకం కోసం విజయం సాధించిన గొప్ప దినమే మేడే అని అన్నారు. కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక సోదరులందరూ ఐక్యంగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాడాలని తెలిపారు. తెలంగాణ భవన్ లో జరిగిన మేడే వేడుకల్లో కేటీఆర్ తో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిరాజుద్దీన్, శ్రీనాథ్ ,నవీన్ నరేష్, ప్రభాకర్ ఎర్రయ్య ,లక్ష్మి, జయ జ్యోతి లంక, స్మరణ్ కుమార్, భీమ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహస్వామి జయంతి-కళ్యాణ మహోత్సవం

**ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** చైతన్యపురి డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ కోసగుండ్ల ఫణిగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు నిర్వహించిన లక్ష్మీ నరసింహస్వామి వారి జయంతి-కళ్యాణ మహోత్సవంలో శుక్రవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ దేవస్థానం అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,ఫణిగిరి కాలనీ కోసగుండ్ల నర్సింహాస్వామి దేవాలయం చైర్మన్ కృష్ణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ రెడ్డి,శ్రీహరి,రత్నాకర్ రెడ్డి,ప్రభు, రామారావు, గణేష్,నాగరాజు,మహేష్,రాకేష్,జలంధర్,నరేశ్,శ్రీధర్ మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం నెత్తురు దార పోసిన కార్మికులు

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి**

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 01(ప్రజాజ్యోతి)** చికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల సాధన కోసం నెత్తురు దార పోసి ప్రాణాలనే వదిలేసారని వారి త్యాగాల ఫలితమే నేటి మేడే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. 141వ మేడే సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని ఆర్కే నగర్ లో శాఖ కార్యదర్శి భైరగోని రాజు గౌడ్ అధ్యక్షతన ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు.ముత్యాల యాదిరెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా.అనంతరం రావి నారాయణ రెడ్డి కాలనీ ఫెజ్ 2 సిపిఐ పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ తో రాజీవ్ గృహ కల్ప,కుంట్లూరు,పెద్ద అంబర్ పేట, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీ,ఆర్ఎన్ఆర్ కాలనీ 1,3,అంజనాద్రి తో పాటు మెట్టు మండలంలోని అన్ని శాఖల్లో అన్ని ప్రాంతాల్లో జెండాలు ఎగారావేశారు.ఈ సందర్భంగా రవీంద్ర చారీ, యాదిరెడ్డి మాట్లాడుతూ 8 గంటల పనిదినం కోసం బానిసత్వ విముక్తి కోసం మరియు పెట్టుబడిదారీ ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న హక్కులను నేడు కేంద్ర ప్రభుత్వం కాలరస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బ్రిటిష్ కాలంలో ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కడం దుర్మార్గమన్నారు.పాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ లు తెచ్చి కార్మికుల్ని తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రణాళిక చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్,సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా,బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్,ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి వేణు మండల మండల నాయకులు యేశాలి నర్సింహా, నాయక్,పేరాల గోపి,తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు నిదర్శనం మేడే

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**భావన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కర్రోళ్ల నరసింహ ఆధ్వర్యంలో మేడే వేడుకలు**

**కార్మికులకు లేబర్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే శంకర్**

**గతంలో కార్మికులకు రూ. 75,000/- రూపాయలు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ అందజేత**



**కొత్తూర్ మే 01 (ప్రజా జ్యోతి)** కార్మికుడు తన చెమట చుక్కలను,రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం మేడే కార్మికుల ఐక్యత,పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీలో భావన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కర్రోళ్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.గతంలో కార్మికులకు రూ. 75,000/- రూపాయలు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు.తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు.శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని ఎమ్మెల్యే చెప్పారు.ఈ సందర్భంగా కార్మికులకు లేబర్ కార్డులు ఎమ్మెల్యే శంకర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాజు, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు కావలి కృష్ణ,జగన్,షాద్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,నరసింహారెడ్డి,శివ, సుమన్,భవన కార్మిక సంఘం నాయకులు జాఫర్, రామచంద్రయ్య, ఇస్తారి, యాదయ్య,నర్సింహా,జగన్, కోటేశ్వరరావు,రమేష్,శేషగిరి, వెంకటయ్య,రఘువరెడ్డి,కార్మికులు తదితరులు పాల్గొన్నారు



## పదిలో మెరిసిన మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు

**56 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా**

**51 మంది విద్యార్థులుఉత్తీర్ణత**

**మోడల్ స్కూల్‌లో 91శాతం ఉత్తీర్ణిత సాధించిన విద్యార్థులు**

**టిజీఎంఎస్ ప్రిన్సిపాల్ అనిలా**



**బషీరాబాద్ మే 1 ప్రజా జ్యోతి :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టీజీఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు సత్తాచాటారని బషీరాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిలా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం టీజీఎస్ మోడల్ స్కూల్లో 2026 సంవత్సరంలో 56 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అనుభవంతులైన ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు పాటలు బోధించడం విద్యార్థులు శ్రద్ధతో చదవడంతో మోడల్ స్కూల్ కు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం చాలా సంతోషమని అన్నారు, మోడల్ స్కూల్ మొదటి స్థానంలో స్ఫూర్తి 484, మహేందర్ 472 రెండవ స్థానం ,యు అనిల్ కుమార్ 465 మూడవ స్థానం సాధించడం జరిగింది,మొత్తం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 91 సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిలా తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది. టీజీ ఎంఎస్ బషీరాబాద్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎంఇసి/ఏసీఈ, కోర్సులు ఉన్నాయి టెన్త్ పాస్ అయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ కు అడ్మిషన్ కావాలని ప్రిన్సిపల్ అనిలా తెలిపారు.

## కార్మికులకు అండగా ఐఎన్ టియుసి

**-ఘనంగా మే డే వేడుకలు**

**-కార్మిక జెండాను ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షుడు ధార సింగ్**





తాండూరు మే 1 ప్రజా జ్యోతి :- ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్. ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఘనంగా మే డే వేడుకలు తాండూరు నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షుడు జిలాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి)అధ్యక్షుడు ధార సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ను 1947 మే 3న స్థాపించబడినదని గుర్తు చేశారు. భారతదేశంలోనే అతిపెద్ద జాతీయ కార్మిక సంఘాల సమాఖ్యలో ఒకటి గా ఉండి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ మెరుగైన ఫలితాలను రాబట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కార్మికులు అందరికీ కూడా కార్మిక శాఖ అందించే లేబర్ కార్డుతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని పొందాలని సూచించారు. కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసేందుకు ఐఎన్ టియు సి సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, యూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్, బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, ఇన్చార్జిలు దొరశెట్టి సత్యమూర్తి, సాయప్ప, మాజీ కౌన్సిలర్లు వెంకన్న గౌడ్, బోయ రవిరాజు, కోల్వార్ నగేష్ వాజిద్ మియా, మొయిజ్ బేగ్,అమీనా బేగం, పర్వీన్ భాను, కుర్షిద్ కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల సేవలు మరువలేనివి

**-కార్మికులకు అండగా ఉంటాం**

**-పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం**

**-నూతన వస్త్రాలు అందజేసిన గ్రామ సర్పంచ్**



**పెద్దేముల్ మే 1 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ గ్రామపంచాయతీ కార్మికులకు ఘన సన్మానం లభించింది. శుక్రవారం రోజు మే డే( ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ) పురస్కరించుకొని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై నర్సింలు స్థానిక గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యపు కార్మికులుగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేయడంతోపాటు శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. నిరంతరాయాంగ కార్మికులకు అండగా ఉండి కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ డివై ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ లాలప్ప, పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం

**- కార్మికులకు మే డే శుభాకాంక్షలు చెప్పిన సర్పంచ్**



**పెద్దేముల్ మే 1 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులను గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ హేమలత లాల్ రెడ్డి శాలువా పూలబలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులను సన్మానించడం వారికిచ్చే గౌరవమని చెప్పారు. ప్రతి కార్మికుడు కూడా ఆరోగ్యవంతంగా ఉండడం కోసం అవసరమైన సామాగ్రిని సరఫరా చేసేందుకు గ్రామ పంచాయతీ ద్వారా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య వ్యవస్థపై పనిచేస్తున్న కార్మికులను అందరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వెంకటయ్య,బిచ్చన్న, పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక పకడ్బందీ అమలు

**- రైతు వారోత్సవాలకు శ్రీకారం**






**వికారాబాద్ ప్రతినిధి మే1(ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులకు ఆదేశించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ప్రణాళిక అమలు, నీట్ పరీక్ష, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి కార్యక్రమాలపై చర్చించారు. ఈ నెల 4 నుంచి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, పంటల విభిన్నీకరణ, రుణాలు, మార్కెట్ సదుపాయాలు, డ్రోన్ వినియోగం, సౌర శక్తి, పశుసంవర్ధక, నీటి వినియోగంపై అవగాహన కల్పించనున్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 90 లక్షల మెట్రిక్ టన్నులు నిర్ణయించగా, ఇప్పటికే వేలాది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు వందల కోట్లు చెల్లింపులు జరిపినట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, గోనె సంచులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేస్తూ ప్రతి గ్రామంలో పనులు కల్పించాలని, కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను 30 రోజుల్లో పరిష్కరించాలని తెలిపారు. మే 3న జరిగే నీట్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు బయోమెట్రిక్ హాజరు, సీసీ కెమెరాలు, భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జనగణన-2027లో భాగంగా స్వీయ గణనపై అవగాహన పెంచాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# పిల్లల భద్రతపై తల్లిదండ్రుల పాత్ర కీలకం

**-చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**-తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య**





తాండూరు మే 1 ప్రజా జ్యోతి :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా. గ్రామాలలో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య చెప్పారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణ పోలీసుల సమక్షంలో అంతారం గ్రామపంచాయతీ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, పట్టణ సీఐ పరమేశ్వర్, అంతారం సర్పంచ్ జంగని లక్ష్మి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలో స్థానిక పోలీస్ అధికారుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆడపిల్లల భద్రత కోసం తల్లిదండ్రుల నిఘాతోపాటు పోలీస్ శాఖ ద్వారా షీటి మ్ నిరంతరాయంగా నిఘా పెడుతుందని చెప్పారు. ఏ విధమైన అభద్రత కార్యకలాపాలు గుర్తించిన వెంటనే షీ టీం బృందానికి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా చిన్న పిల్లలు యువకులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలన్నారు. అవసరమైతే పోలీసుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. పోలీసులు ఎప్పటికైనా ప్రజల మేలును కోరే విధంగా పనిచేస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై అంబరయ్య, గ్రామ ఉపసర్పంచ్ వడ్డే రవి, స్థానికులు పెండ నర్సింలు, కోస్గి ఆశన్న,జంగని వెంకటయ్య, సుందరి వెంకట్ రెడ్డి, జంగని మొగులయ్య,సంగెమ్ శ్రీనివాస్, మంగలి చంద్రయ్య, పుల్ల అరవింద్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కార్మికుల హక్కులను కాల రాస్తున్న కేంద్రం

**-మే డే స్ఫూర్తితో లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**-సిఐటియు కార్మిక సంఘాల డిమాండ్**







**తాండూరు మే 1 ప్రజా జ్యోతి :-** ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని తాండూర్ పట్టణంలో సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించి అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా మున్సిపల్ కార్యాలయం,తాండూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మే డే ను పురస్కరించుకొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, టీజేఎస్ నాయకుడు సోమశేఖర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి శరణప్ప లు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ చరిత్రలోనే మే1వ తేదీ, ఒక సాధారణ రోజు కాదుఅనేది అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అది కార్మికుల చెమట, త్యాగం, పోరా టం, ఐక్యతకు ప్రతీక అనే నమ్మకాన్ని నిలబెట్టిన కార్మిక సంఘాలు నిరంతరంగా పోరాడుతున్నాయన్నారు. రోజుకు ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో వీధుల్లో ప్రాణాలు అర్పించిన కార్మికుల స్ఫూర్తిని గుర్తు చేసే ఈ రోజు. కార్మికుల హక్కులకు భరోసా నిచ్చే నాయకుడు రావాలని పిలుపునిచ్చారు.సిఐటియు తాండూర్ మున్సిపల్ వర్కర్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు కే రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ప్రధాన కార్యదర్శి డి వెంకట్, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలి యూనియన్ అధ్యక్షుడు ఎం అంజప్ప, కార్యదర్శి నర్సిములు, కోశాధికారి బాలప్ప, మున్సిపల్, హమాలి, గ్రామపంచాయతీ కార్మికులు వెంకటప్ప, వెంకటేష్, నర్సిములు, జిలాని, లక్ష్మీ, అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్మికులకు చీరల పంపిణీ





**శేరిలింగంపల్లి,మే 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలో మే డే సందర్భంగా పరిశుభ్రత కార్మికులకు మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ మిరియాల ప్రీతమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ... సమాజ సేవలో ముందుండి పనిచేస్తున్న మిరియాల ప్రీతమ్ సేవలను అభినందించారు. పరిశుభ్రత కార్మికుల పట్ల చూపుతున్న ఆదరణ ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే టీపీసీసీ జనరల్ సెక్రటరీ మరియు శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... మిరియాల ప్రీతమ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ...మే డే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పరిశుభ్రత కార్మికులు సమాజానికి చేస్తున్న సేవలు అమూల్యమని, పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర కీలకమని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ కౌన్సిలర్ రవీందర్ రావు,కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,రవీందర్ రెడ్డి,అక్బర్ ఖాన్, అయాజ్ ఖాన్,హరి కిషన్,మోయిస్, ఉదయ్,రాజన్ ,శ్రీహరి, విష్ణుమూర్తి,వాసు, శాంత, నజియా,వరలక్ష్మి,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోత్కూర్ గ్రామ పెద్దలు



**దోమ మే 01 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ వాస్తవ్యులైన మంగలి హనుమంతు కుమారుడు శ్రీనివాస్ వివాహ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం రోజున దిర్సంపల్లి పటేల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు మంగలి లక్ష్మయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## కల్వర్టు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ మే 01 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని శివరెడ్డిపల్లి గ్రామంలో 30 లక్షల నిధులతో వాగుపై కల్వర్టు నిర్మాణ పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

# రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్త డాక్టర్ కె పరిమిళ




**బషీరాబాద్ మే 01 (ప్రజా జ్యోతి :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం, తాండూరు వారి ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు" కార్యక్రమం బషీరాబాద్ మండలంలోని నవల్గా గ్రామ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. కె. పరిమళ మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు. యూరియా అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని దీర్ఘకాలిక ఉత్పాదకత తగ్గుతుందని పేర్కొన్నారు. జనుము జిలుగా వంటి పచ్చిరొట్ట ఎరువులు వాడి యూరియా వాడకం తగ్గించుకోవచ్చు అని సూచించారు . అలాగే మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డా.వై. భారతి మాట్లాడుతూ రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని సూచించారు. అధిక రసాయనాల వాడకం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. పురుగుల మందుల ప్రభావం వల్ల రైతులకు మేలు చేసే వానపాములు మరియు మిత్ర పురుగులు కూడా నశిస్తున్నాయని తెలిపారు. అలాగే పంట మార్పిడి తప్పని సరిగా చేసుకోవాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా మక్కిన పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, జీవన ఎరువులు వినియోగించాలని సూచించారు. పంటలను కాపాడటానికి వేపనూనె స్ప్రే, రసం పిల్చు పురుగులకు జిగురు అట్టలు అమర్చడం వంటి సహజ పద్ధతులను వినియోగించి రసాయన రహిత పంటలను పండించాలని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎన్ .అనిత మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను పాటించి ఆర్థికంగా ఎదగాలన్నారు.అలాగే రైతు రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సామ్యేల్, సౌమ్య, వసీం, ప్రవీణ్, నవీన్, వివిధ గ్రామల సర్పంచ్లు మరియు రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను గుర్తించిన రోజు మేడే





**– మేడే అమెరికాలో ప్రారంభమై ప్రపంచవ్యాప్తంగా జరుగుతుండడం కార్మికులందరికీ గర్వకారణం**

**– టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ కార్మికుల పండుగ రోజు మేడే అని కార్మికుల హక్కులను గుర్తించిన రోజు కాబట్టే మేడేను ప్రపంచ కార్మికులందరూ జరుపుకుంటున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మేడే సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని పలుచోట్ల ఆయన స్థానిక నాయకులతో కలిసి ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా పార్టీ నాయకుడు లక్ష్మణ్ గౌడ్ ఆహ్వానం మేరకు అక్కడ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు ను రమేష్ ప్రారంభించారు. ఏ క్యాంపులో అధిక సంఖ్యలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. సుమారు 100 మంది జిహెచ్ఎంసి కార్మికులకు పండ్లు చీరలను రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మూసాపేటలో ఐఎన్టీయూసీ నాయకుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమేష్ పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను గౌరవించి వారి హక్కులను చట్టం రూపంలో అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని, వారికి అన్నివేళలా అండదండలుగా ఉంటుందన్నారు. ముందుగా మే డే ఉత్సవాలు అమెరికాలో ప్రారంభమైనా నేడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతుండడం కార్మికులందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గంధం రాజు ,దినేష్ కుమార్, రంగమోహన్, రాఘవేందర్, సతీష్ , నరసింహ, మస్తాన్ రెడ్డి, కనకయ్య, సుంకన్న, మొఇజ్ , వేణు,భారతి, రేష్మ, అమర్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది, జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యాపీఠ్ పాఠశాలలో ఘనంగా పబ్లిక్ పరీక్షల ఫలితాల సంబరాలు







**ఉప్పల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** ఉప్పల్ ప్రాంతంలోని వివేకానంద విద్యాపీఠ్ పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు సాధించిన విజయాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రతిభావంతమైన ఫలితాలను సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ ఫలితాలలో సయ్యదా ఆమేనా 582/600 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, ఎం. అభిగ్నా 567/600 మార్కులతో ద్వితీయ స్థానం, వై. వైష్ణవి 561/600 మార్కులతో తృతీయ స్థానం పొందారు. అదేవిధంగా, మొత్తం 15 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్ కొడూరి ఛైర్మన్ ఉషా కొడూరి టాపర్లను శాలువా పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కార్యక్రమంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సుధాకర్ కొడూరి మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి ముఖ్య కారణమని తెలిపారు. అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాలతో ముగిసింది.

## పెంజర్ల లో చలివేంద్రం ఏర్పాటుచేసిన సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

**సర్పంచ్ జగన్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**కొత్తూర్ మే 01 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండలంలోని పెంజర్ల బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ..మండే ఎండల్లో ప్రజలు,ముఖ్యంగా బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు వివిధ గ్రామాలకు ప్రయాణించే వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛమైన మరియు చల్లని తాగునీటిని ఇక్కడ నిరంతరం అందుబాటులో ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి గౌస్, వార్డు సభ్యులు ఆర్ రాములు, వేదంతా చారి,మంద మాధవి, కాటన్ రమాదేవి,ఆకనపల్లి మాధవి,దేశాల శారద,కటిక్కి మైబూజీ,కావలి శేఖర్,కారోబార్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పెళ్లికి అండగా సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య-- కేసారం గ్రామంలో ఆదర్శ సేవ



**మోమిన్ పేట్: మే 1( ప్రజా జ్యోతి):** కేసారం గ్రామంలో ఆడపిల్లల సంక్షేమం కోసం సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య చేపడుతున్న సేవలు గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నాయి. గ్రామానికి చెందిన గడ్డమీదీ శోభా--యేసయ్య దంపతుల కూతురు పెళ్లి సందర్భంగా సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య రూ.25,000 ఆర్థిక సహాయం అందించి తన పెద్ద మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఆడపిల్లల పెళ్లిళ్లలో ఇలాంటి సహాయం అందించడం వల్ల పేద కుటుంబాలకు ఎంతో ఊరట కలుగుతుందని, సర్పంచ్ చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతలను కూడా సమానంగా నిర్వర్తిస్తున్న నాయకుడిగా కిష్టయ్య పేరు నిలుస్తుందని కొనియాడారు. సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా ఆడపిల్లల పెళ్లిళ్లలో ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సహాయం అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

## కార్మికులకు ఘనంగా సన్మానం



**దోమ మే 01 ( ప్రజా జ్యోతి ) :** మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొత్తపేట రామకృష్ణ ధనేశ్వర్ ఆద్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ ఎర్ర సారంగి,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ బ్యాగరీ శ్రీనివాస్ మరియు కుమ్మరి చెన్న కేశవులు,బైండ్ల చంద్రయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## దోర్నాల్‌పల్లి లో దేవతల ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్




**దోమ మే 01 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని దోర్నాల్‌పల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి,ద్వజస్థంభ,నాభిశిల, నాగదేవత, నవగ్రహ దేవతల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## హక్కుల కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాడాలి

**– సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారమే సీఐటీయూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, రవాణా రంగ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేపడుతోందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, మండల కార్యదర్శి మాల చందు, చేవెళ్ల మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు జి.నరేష్, కార్యదర్శి సిహెచ్.నరేష్, ఉపాధ్యక్షులు జనార్ధన్, సాయిలు, వెంకటయ్య, శ్రీను, మహేందర్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిరి సీపీ గా బాధ్యత్తులు చేపట్టిన బి.సుమతి

## మక్కృష్ణ వీధిలో ఘనంగా
# కార్మిక దినోత్సవ వేడుకలు

**– కార్మికులను శాలువాతో సత్కరించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురం రెడ్డి**



**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు, కాలనీవాసుల సమక్షంలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్మికుడు జవాన్ కుమార్, అధ్యక్ష కార్యదర్శులు కార్మికులచే కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పురందరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము సుమారు 50 మంది కార్మికులకు శాలువలతో సన్మానం చేసి, వారి సమక్షంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంచటం జరుగుతుందని అన్నారు. కార్మికులకు, మా తోటి సోదరి సోదరులుగా భావిస్తూ వారితో ఎల్లప్పుడు కలిసిమెలిసి ఉంటామని, కాలనీలో ఏ చిన్న సమస్య ఎదురైన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రమేష్ నాయక్, విజయ్, అప్పలరాజు, శ్రీనివాస్, మహిళా కార్మికులు అనసూయమ్మ, వెంకటమ్మ, కమిటీ సభ్యులు సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సునీల్, పటేల్, కిషోర్, జలంధర్ రెడ్డి, శ్రీధర్, నరేందర్ రెడ్డి, మూర్తి, టైగర్ పురుషోత్తం తదితరులు పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యదర్శి రాంచంద్రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు, కాలనీవాసులకు కమిటీ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా గోపాల్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు

**– శుభాకాంక్షలు తెలిపిన మధుయాష్కి గౌడ్**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** శుక్రవారం చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా టిపిసిసి చైర్మన్ మరియు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మధు యాష్కి గౌడ్ గోపాల్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు మరియు చంపాపేట్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ గా ఎన్నికైన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ యొక్క కార్యక్రమంలో జక్కా సందీప్ గారు గౌస్ గారు అంతటి శ్రీనివాస్ గౌడ్ మొదలగు వారు పాల్గొని జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసినారు

## త్యాగాల ఫలితమే మేడే

**– టిఎన్టియుసి మండల అధ్యక్షుడు కమ్మరి యాదగిరి చారి**



**కొత్తూర్ మే 01 (ప్రజా జ్యోతి):** కార్మికుల హక్కుల పరిరక్షణలో టిడిపి ముందుంటుందని టిఎన్టియుసి మండల అధ్యక్షుడు కమ్మరి యాదగిరి చారి అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని విజయలక్ష్మి చౌరస్తాలో టిఎన్టియుసి మండల అధ్యక్షుడు కమ్మరి యాదగిరి చారి ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎంతో మంది త్యాగధనుల త్యాగ ఫలితమే ఈ మేడే,బానిసత్వ సంఖ్యల నుండి విముక్తి కలిగించినా మహానీయూలకు నివాళులు అర్పించి వారి త్యాగాలను స్మరించుకుంటూ జెండా ఆవిష్కరణ చేశారు.అర్హత కలిగిన ప్రతి కార్మికుడికి అండగా నేను నా తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి కోత్తూర్ మండల అధ్యక్షుడు గురుకుంట గణేష్ గౌడ్,కోత్తూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగగళ్ళ రంజిత్ కుమార్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సతీష్,వెంకటెశ్వర రెడ్డి, బుచ్చయ్య,నవాబ్,గోవింద్, శ్రీహరి,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపల్ కమిషనర్గా బి.యాదగిరి

**– బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్**





**చేవెళ్ల, మే 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పురపాలక సంఘం నూతన కమిషనర్గా బి.యాదగిరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ నుంచి బదిలీపై వచ్చిన ఆయన చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు కమిషనర్గా పనిచేసిన వెంకటేశం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) హెడ్ ఆఫీస్కు బదిలీ అయ్యారు. ఈ మేరకు నూతన కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన బి.యాదగిరికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురపాలక పరిధిలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# సమ సమాజ నిర్మాణమే కార్మిక వర్గ లక్ష్యం

**– ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ల తప్ప**

**– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**





**రాజేంద్రనగర్ మే 01 (ప్రజా జ్యోతి)** సమ సమాజ నిర్మాణమే కార్మిక వర్గ లక్ష్యం అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినం మేడే ఉత్సవాలు శంషాబాద్ మండల కేంద్రంలో నర్రగిరి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాను మేడే ఉత్సవాలను శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతాలు పాల్గొని జండాలను ఆవిష్కరించారు. అనంతరం రాల్లగూడ రోడ్డు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నపు ప్రభు ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన మేడే ఉత్సవాలలో పాల్గొని జెండాను పానుగంటి పర్వతాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదిస్తూ సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం పోరాడాలి అని పిలుపునిచ్చారు.నాడు అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాపితంగా కార్మికులు ఏకమై పోరాడి పని గంటల చట్టాలను కనీస వేతనాలను ఇతర మౌలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు.ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు.కార్మిక చట్టాలను సాధించుకోవడానికి నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.మేడే దినాన్ని పోరాటాల దినంగా మార్చి భవిష్యత్తు ఉద్యమాలను నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకర రాజు, నరేష్ నాయక్, శీను, రాజేందర్ గౌడ్, రైతు సంఘం నాయకుడు బద్దం శివారెడ్డి,శ్రీనివాస్ చారి, దేవేందర్ నాయక్, లోకేష్ నాయక్, సతీష్ ముదిరాజ్, లింగం యాదవ్, మల్లేష్, చిరంజీవి, హరి నాయక్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు నీతి నిజాయితీకి మారు పేరు

**---రాజేంద్రనగర్ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి**



**రాజేంద్రనగర్, మే 01 (ప్రజా జ్యోతి)** ఆర్టీసీ కార్మికులు నీతి నిజాయితీకి మారు పేరు అని ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి అన్న.దశుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో పనిచేసిన కార్మిక నాయకుడు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శి వడ్డె. చంద్రయ్య, కేకే రెడ్డి, శ్రీశైలం, షర్ఫుద్దీన్, గౌస్, సురేందర్ రిటైర్ మెంట్ సందర్భంగా డిపో మేనేజర్ కృష్ణారెడ్డి పాల్గొని వారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. వడ్డే చంద్రయ్య సుదీర్ఘ కాలం పాటు కార్మిక నాయకునిగా కార్మికులకు విశేష సేవలందించారని కొనియాడారు. చంద్రయ్య 204 రాజ్యాంగ పుస్తకాలను కార్మికులకు బహుకరించడం చాలా మంచి పరిణామమని అన్నారు. రిటైర్మెంట్ అయిన కార్మికులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆర్టీసీ అభివృద్ధిలో కీలక భూమిక పోషించారని వారి సేవలను కొనియాడారు. కార్మికులు కష్టపడి పిల్లలను ఉన్నత స్థానంలో నిలబెట్టడం చాలా గర్వకారణమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శి చంద్రయ్య మాట్లాడుతూ నేను రాజ్యాంగ పుస్తకాలను బహుకరించడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదివి అమలుపరిచే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఉన్నటువంటి ఉన్నత స్థానంలో ఉన్నటువంటి ఐఏఎస్ లు ఐపీఎస్ లు వివిపి లందరూ రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకున్న వారందరూ రాజ్యాంగ అమలుకు కృషి చేయాలని అన్నారు. విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు కార్మికులకు అభినందనలు తెలియజేశారు. ప్రతిగా గ్రామంలో రాజ్యాంగ అవగాహన సదస్సులను నిర్వహించి రాజ్యాంగం పై అవగాహన కల్పించాల్సిందిగా మేధావులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు కార్మికులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ నీలిమ, కార్మిక నాయకులు అలీ, కృష్ణ, మధు, అగ్రయ్య, అంజయ్య, నారాయణ, సురేందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ బస్ స్టేషన్లో ఆర్టీసీ కార్మికుల పాలాభిషేకం







**బోయిన్ పల్లి,మే01.(ప్రజా జ్యోతి):** మే 1కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ కార్మికులు జూబ్లీ బస్ స్టేషన్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ దీర్ఘకాలిక న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెను విరమింపజేసి, ఆర్టీసీ విలీనం, వేతన సవరణ, కార్మిక సంఘాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నాయకత్వం వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, కార్మికుల శ్రమను గౌరవిస్తూ వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని, ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించడానికి ముందుకొచ్చిందని పేర్కొన్నారు.అదేవిధంగా, గత ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేశారని, కార్మికుల పట్ల సరైన స్పందన లేకపోవడంతో తీవ్ర పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కార్మికుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం సరస్వతి, డిపో మేనేజర్ రవీందర్, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్మికుల హక్కుల సాధనకు ప్రతీక -- మే డే: జంపన ప్రతాప్

**బోయిన్పల్లి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పణ**



**బోయిన్పల్లి, మే 1.(ప్రజా జ్యోతి):** కార్మికులు తమ హక్కులు సాధించుకున్న చారిత్రాత్మక దినంగా మే డే ను గుర్తించాలంటూ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. శుక్రవారం బోయిన్పల్లి అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మే డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, అమెరికాలోని చికాగోలో 16 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ కార్మిక చరిత్రలో కీలక మలుపు తిప్పిందన్నారు. ఆందోళనలో పలువురు ప్రాణాలు కోల్పోయినా, చివరకు 8 గంటల పని విధానం సాధించారని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మే 1న మే డే జరుపుకుంటున్నామని చెప్పారు.కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాల్యాద్రి, ముప్పిడి మధుకర్, సాయిబాబా యాదవ్, మధు, యాదగిరి, సురేష్, సత్యనారాయణ, నర్సింహా, పెయింటర్ శ్రీను, పవన్, శ్రీకాంత్, శశి, ముకేశ్ యాదవ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేట్ లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**మేడ్చల్, మే 1 (ప్రజాజ్యోతి):** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని ఎల్లంపేట మున్సిపాలిటీ పదవ వార్డు కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలోని మున్సిపల్ కార్యాలయం నుండి బస్ స్టాప్ వరకు రూ.20లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్ ప్రారంభించారు. అలాగే సిసి రోడ్డు పనులను కౌన్సిలర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఇలాంటి సమస్యలు వార్డు పరిధిలో తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి పనిచేస్తానని చెప్పారు.

# ఘనంగా సన్నాహక సమావేశం




**జవహర్ నగర్ మే 1 (ప్రజా జ్యోతి)**మే 10వ తేదీన పరేడ్ గ్రౌండ్స్ లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ నేపథ్యంలో జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు కమలాకర్, కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో బాలాజీ నగర్ వాసవి కళ్యాణ మండపంలో సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, మే 10న జరిగే ప్రజా ఆగ్రహ సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కాలనీ అధ్యక్షులు, డ్వాక్రా మహిళలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు కుటుంబ సమేతంగా హాజరై ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి , కంటెస్టెడ్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , మాజీ ఎంపిటిసి సోభా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి , మహేందర్ యాదవ్ , సంతోష్ గుప్త , మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు , రాంబాబు, రాము నాయక్, మాధవి, మహేశ్వరి గౌడ్, చంద్రమౌళి, మైపాల్ రెడ్డి, సన్నీ, డాక్టర్ యాదగిరి, బొమ్మ యాదగిరి, అనిల్ గుప్తా, తదితరులు బిజెపి శ్రేణులు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను సాధించు కోవడానికి కార్మికులంతా ఏకం కావాలి

- నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసే వరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు
- రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ, మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, మే 01 (ప్రజా జ్యోతి):** కార్మిక చట్టాలను సాధించు కోవడానికి కార్మికులంతా ఏకం కావాలని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ, మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినం మేడే ఉత్సవాలు శుక్రవారం రాజేంద్రనగర్ మండలం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి టి ఆనంద్ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రాజేంద్రనగర్ మున్సిపల్ జోన్ కార్యాలయం దగ్గర జండాలను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నాలుగు కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలను సాధించు కోవడానికి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే దినాన్ని పోరాటాల దినంగా తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికుల సమస్యల మీద పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్మికుల అందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని మేడే సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మే నెలలో మున్సిపల్ కార్మికులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్ర నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచే విధంగా పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ లోని ఆరంగర్ చౌరస్తాలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం మండల అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షులు రాజు, ఈశ్వర్, శ్రీను, శేఖర్, నరసింహ, రమేష్, సురేష్, జాషువా, సంగీత, సంతోష, పుష్పమ్మ, సునీత, నాగమ్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల నిర్మూలనకు కఠిన చర్యలు.!

- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి
- జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం

**ఇబ్రహీంపట్నం మే 01 ప్రజజ్యోతి:** నకిలీ విత్తనాల నిర్మూలనపై, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లాలో నకిలీ (స్పూరియస్) విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టడం కోసం జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించబడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యంగా ఉన్న "నకిలీ విత్తనాల రహిత రాష్ట్రం" సాధన దిశగా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయి.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ, సీడ్ కార్పొరేషన్లు (TSSDC/TSSOCA) మరియు రవాణా శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటయ్యాయి. జిల్లాలో 3 జిల్లా స్థాయి బృందాలు, 6 డివిజనల్ స్థాయి బృందాలు, 26 మండల స్థాయి బృందాలు పనిచేస్తున్నట్లు తెలియజేయబడింది. జిల్లాలో ప్రస్తుతం 474 రిటైల్ విత్తన దుకాణాలు, 9 విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు, 224 లైసెన్సు కలిగిన విత్తన హోల్డర్లు ఉన్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి పంటలలో నకిలీ విత్తనాల సమస్య ఎక్కువగా ఉన్నందున, సీజన్ మొత్తం కఠిన తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు.




నకిలీ విత్తనాలు అనగా లైసెన్సు లేని సంస్థలు తయారు చేసినవి, అనధికారికంగా విక్రయించబడినవి, సరైన లేబులింగ్ లేని ప్యాకెట్లు, గడువు ముగిసినవి, తక్కువ నాణ్యత గలవి అని నిర్వచించబడింది.

**ఈ సమస్యను అరికట్టేందుకు:**

టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా నిరంతర తనిఖీలు విత్తనాల నమూనాల సేకరణ, పరీక్షలు, సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా, నిందితులపై IPC 420, EC Act 1955, నావవసం చాష్ ప్రకారం కేసులు నమోదు అలాగే రైతులకు అవగాహన కల్పించేందుకు, లైసెన్సు ఉన్న దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలి. అనధికారిక విక్రేతల వద్ద కొనరాదు. రైతు వేదికల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.. ఈ సమావేశంలో హెర్బిసైడ్ టాలరెంట్ (ఘ) పత్తి విత్తనాలపై చర్చించారు.



**కేంద్ర ప్రభుత్వం ఆమోదించనివి.!**

ఈ విత్తనాలు కేంద్ర ప్రభుత్వం ఆమోదించని జన్యుమార్పిడి (+వీ) విత్తనాలు కావడంతో వాటి సాగుకు చట్ట విరుద్ధమని, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం శిక్షార్హమని తెలిపారు.

గ్లైఫోసేట్ వంటి రసాయనాల వినియోగం ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమని హెచ్చరించారు. చివరిగా, నకిలీ విత్తనాల నిర్మూలనకు కఠిన చర్యలతో పాటు రైతుల సహకారం కూడా అత్యవసరమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

# పోచారంలో కన్నుల పండుగగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

- స్వామివారి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణం
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న వివిధ గ్రామాల భక్తులు

**ఇబ్రహీంపట్నం 01మే ప్రజాజ్యోతి:** పోచారం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన, శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి, ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, పోచారం, కర్ణంగూడ గ్రామాల సరిహద్దులో నెలకొన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని, పోచారం గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ యొక్క కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు పొందిన అనంతరం కళ్యాణంలో పాల్గొన్న ఆయన ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామివారి ఆశీస్సులతో ఇరు గ్రామాల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆశించారు. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూములను పరిరక్షిస్తామని, దేవాలయం సమీపంలో ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా కలిసిమెలిసి ఉండాలని ప్రజలకు సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లాగా తొర్రూరు గ్రామంలోని దేవాలయాన్ని సొంత నిధులతో నిర్మిస్తున్నామని తెలిపారు.

పోచారం గ్రామం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కళ్యాణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసి శేఖర్గౌడ్ మామ, మాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్, కర్ణంగూడ సర్పంచ్ వంగేటి తిరుమల్ రెడ్డి, ఏసిపి కెపివి రాజు, సిఐలు సత్యనారాయణ, మధు,ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం (రామారావు), పోచారం గ్రామం ఉపసర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు గొరిగే రమేష్, మనసంత సురేష్, నాయకులు తాళ్ళపల్లి చిన్న, భగీరథ, అర్జున్ గౌడ్, కాటం కిషోర్ గౌడ్, గోదాసు శ్రీను, జంగయ్య, చింతాకు రవి గౌడ్, నల్లబోలు లావణ్య పాండురంగ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పులకంటి వెంకటరామిరెడ్డి పాండురంగ రెడ్డి, పంది సుశీలమహేందర్, కాటం కృష్ణ గౌడ్, నాయకులు కాటం శ్రీనివాస్ గౌడ్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ఎనిమిది గంటల పని కార్మిక వర్గం ప్రాథమిక హక్కు

- సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- మండల కేంద్రంలో గ్రామాల్లో ఘనంగా మేడే ఉత్సవాలు
- ఇబ్బందులతో పెనుబారాలు మోస్తున్న సామాన్యులు
- భవిష్యత్తు కోసం కార్మిక కర్షక వర్గాలు ఉద్యమించాలి
- ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలు
- నిరుద్యోగ రక్కసి కోరలతో పై పైకి పోతున్న నిరుద్యోగం

**యాచారం, మే 01 (ప్రజాజ్యోతి):** ఎనిమిది గంటల పనివిధానం ప్రపంచ కార్మిక వర్గం సాధించిన ప్రాథమిక హక్కుగా స్థిరపడిందని తద్వారా వేతనాలకు చట్టబద్ధత వచ్చిందని ఇవి ఎవరో ఇచ్చిన వరాలు కావని పోరాడి సాధించుకున్న విజయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య చెప్పారు. సిపిఎం ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రం, చింతపట్ల నల్లవెల్లి కొత్తపల్లి మేడిపల్లి ధర్మన్న గూడెం అయ్యవారిగూడెం సింగారం కురిమిద్య నంది వనపర్తి మాల్ లో కార్మిక, కర్షకులతో కలిసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించే సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడారు. బిజెపి పాలకులు అమెరికన్ సామ్రాజ్యవాదానికి లొంగిపోతున్న కారణంగా నేడు దేశంలోని కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులు, అనేక బారాలు మోయవలసి వస్తుందన్నారు. ఇజ్రాయిల్ తో అమెరికన్ సామ్రాజ్యవాదంతో అంట కాగుతుందన్నారు. దేశంలో మతోన్మాదం ఒక రాజకీయ వ్యూహమని రామజన్మభూమి, గోరక్షణ వంటివి బీజేపీని అందలమెక్కించాయని చెప్పారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని నిరుద్యోగ రక్కసి కోరలు చాచుతుండడంతో నిరుద్యోగం పైపైకి పోతుందన్నారు. దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులే బిజెపి ఆర్థిక విధానాలవల్ల, మిగతా అన్ని మతాలతోపాటు చితికిపోతున్నారని అన్నారు. అందరికీ పనిలేదని పైపెచ్చు ఉన్న ఉపాధికి భద్రత, బీమా, రేపటికి ధీమా లేదన్నారు. రేపటి భవిష్యత్తు కోసం కార్మిక వర్గం ఇతర శ్రామిక వర్గాలను కలుపుకొని ఉద్యమించాలన్నారు.





కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య , సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు అలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పీరియాటి వెంకటయ్య, తావు నాయక్, ముచ్చర్ల లాజర్, పెద్దయ్య, బాల్రాజ్ ,ఎం జె వినోద్ కుమార్, జగన్ పార్టీ శాఖ కార్యదర్శిలు పార్టీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రమ పునాదిపైనే అభివృద్ధి సాధ్యం

- సామాజిక ఉద్యమ నేత కొంగరి లింగం
- కార్మిక కర్షకులకు ఘనంగా సన్మానం
- శమ లేని ప్రగతి అభివృద్ధి పథంలో పురోగమించదు
- కార్మికుల శ్రమైక జీవనాన్ని గౌరవిద్దాం

**యాచారం, మే 01 (ప్రజాజ్యోతి):** ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నందివనపర్తి గ్రామపంచాయతీలో సామాజిక ఉద్యమ నేత కొంగరి లింగం (చంటి ) ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి, తాపీ, ట్రాక్టర్, సెంట్రింగ్, ఆటో, వ్యవసాయ కార్మికులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం లింగం మాట్లాడారు. ఏ రోజు ఏ కార్మికుడు లేకపోయినా ఈ ప్రపంచం నిలిచిపోతుందని తెలిపారు. ఏ రంగంలోనైనా శ్రమ పునాదిపైనే అభివృద్ధి నిర్మించబడుతుందన్నారు. శ్రమలేని ప్రగతి అభివృద్ధి పథంలో పురోగమించదని శ్రమను నమ్ముకున్నప్పుడే సమాజం, దేశం అభివృద్ధి పథంలో పురోగమించేలా శ్రమ కొత్త బాటలు వేస్తుందన్నారు. గ్రామాభివృద్ధి నుంచి దేశాభివృద్ధి వరకు కార్మిక లోకం శ్రమ జీవనమే అత్యంత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కార్మికుల శ్రమైక జీవనాన్ని గౌరవించడం మనందరికి గౌరవప్రధమన్నారు. నిరంతరం కష్టించి పనిచేయడంతోనే మానవ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రపంచాన్ని తమ రెక్కల కష్టంతో నడిపిస్తున్న కార్మిక లోకానికి పాదాభివందనాలు అంటూ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## ఎం ఈ ఎస్ కార్యాలయంలో మే డే వేడుకల్లో ప్రసంగిస్తున్న జీఎస్ పరశురాం

**బోయిన్ పల్లి, మే1. (ప్రజా జ్యోతి):** మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ లో కార్మికులకు పదోన్నతులు కల్పించడంలో యూనియన్ కీలక పాత్ర పోషించిందని యూనియన్ జనరల్ సెక్రటరీ జీఎస్ పర్శరాములు తెలిపారు.మే డే సందర్భంగా మడ్ ఫోర్ట్ ఎం ఈ ఎస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన ఒకే ఏడాది కాలంలో సుమారు 240 మంది కార్మికులకు ప్రమోషన్లు పొందేలా కృషి చేసినట్లు పేర్కొన్నారు.పరశురాం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పలు కీలక డిమాండ్లు ఉంచారు:కనీస వేతనం రూ.72,000 గా నిర్ణయించాలి 8వ పే కమిషన్‌ను తక్షణమే అమలు చేయాలి. ఇప్పటివరకు ఏ సీఎం స్థాయి వరకు మాత్రమే ఉన్న పదోన్నతులను, దాని పైన కూడా విస్తరించాలి ఐ ఎన్ టి యు సి నాయకుడు సంజీవ్ రెడ్డి నాయకత్వంలో ఈ డిమాండ్ల సాధన కోసం జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.ఎన్ చారి, సిబి వెంకటేష్, వేణుగోపాల్ చీఫ్ ఇంజనీర్ రాజీవ్ లోచన్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ డైరెక్టర్ రాజ్ నారాయణ్ , జీఈ నార్త్ ఆర్.కే. మీనా, జీఈ సౌత్ ఆర్.సీ. మీనా, రాజీవ్, కార్తికేయ, రాకేష్ తదితర యూనియన్ నాయకులు 11 జి ఈ నుండి, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## వైశాఖ పౌర్ణమి సందర్భంగా బొల్లారం భూ లక్ష్మమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు -- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించిన ఎమ్మెల్యే





**బోయిన్ పల్లి, మే1. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం బొల్లారం డౌటన్ బజార్‌లోని శ్రీ భూ లక్ష్మమ్మ దేవాలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నన్ నర్సింహన్, వేణుగోపాల్ రెడ్డి, మురళీ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ, బాలరాజు, రంగా రవీందర్ గుప్త, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**బోయిన్ పల్లి, మే 1.(ప్రజా జ్యోతి):** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ బేగంపేట్ పరిధిలోని ప్రముఖ హోటల్ తాజ్ వనిత బేగంపేట్ లో శుక్రవారం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హోటల్ నిర్వహణ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ త్రిముల్గెర్రీ డివిజన్ మల్కాజిగిరి ఏసీపీ జి. శంకర్ రాజు, ట్రాఫిక్ పీఎస్ బేగంపేట్ ఆర్ఎస్ఐ అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలను తగ్గించాలంటే ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం వంటి అలవాట్లు ప్రాణాలకు ముప్పు తెస్తాయని హెచ్చరించారు. అలాగే రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయకూడదని, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరమని వివరించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ద్వారానే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. హోటల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ రహదారి భద్రతకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారులను సురక్షితంగా మార్చేందుకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు.



## కార్మిక హక్కుల పరిరక్షణే మే డే లక్ష్యం

- పామేన జ్యోతి బీమ్ భరత్
- మొయినాబాద్‌లో ఘనంగా మే డే జెండా ఆవిష్కరణ




**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** దేశ అభివృద్ధి చక్రాలను తమ చెమట చుక్కలతో తిప్పేది కార్మికులేనని, శ్రామికుల హక్కుల పరిరక్షణే మే డే యొక్క అసలైన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పామేనా శ్రీ జ్యోతి బీమ్ భరత్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్‌లో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పామేనా శ్రీ జ్యోతి బీమ్ భరత్ పాల్గొని జెండావిష్కరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో కార్మికుల పాత్ర అపారమని, వారి శ్రమ లేకుండా సమాజ పురోగతి సాధ్యం కాదని అన్నారు. కార్మికులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మే డే కేవలం సెలవు రోజు కాదని, అది కార్మిక హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటానికి ప్రతీక అని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలో రోజుకు 15 నుంచి 16 గంటలు దుర్భర పరిస్థితుల్లో పని చేసిన కార్మికులు '8 గంటల పని దినం' కోసం అమెరికాలోని చికాగో నగరంలోని హేమార్కెట్ వద్ద చేసిన పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆ పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాలకు గుర్తుగానే ప్రతి సంవత్సరం మే 1 న మే డే జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రపంచంలో ఏ వస్తువు తయారవ్వాలన్నా, ఏ భవనం నిర్మించాలన్నా దాని వెనుక కార్మికుడి శ్రమే ఉంటుందని అన్నారు. రైతు పొలంలో శ్రమిస్తేనే అన్నం, కర్మాగారాల్లో కార్మికులు పనిచేస్తేనే వస్తువులు, నిర్మాణ కార్మికులు కష్టపడితేనే మనకు నివాసాలు సిద్ధమవుతాయని చెప్పారు. ఆధునిక సాంకేతికత పెరిగినా మనిషి శ్రమకు ఉన్న విలువ తగ్గదని, కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత, ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమమే దేశ సంక్షేమమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల లేబర్ సెల్ అధ్యక్షుడు సయ్యద్ వసీం, టీపీసీసీ సభ్యుడు, తోలుకట్ట మాజీ సర్పంచ్ బొల్లిగిద్ద సత్యనారాయణ, మొయినాబాద్ లేబర్ సెల్ మండల అధ్యక్షుడు కే హరేందర్ గౌడ్, తోలుకట్ట గ్రామ అధ్యక్షుడు వడ్ల రవీందర్ చారి, నాయకులు ఇంద్రసేన గౌడ్, శ్రీకాంత్, నాని తదితరులు పాల్గొన్నారు.ఖ

## హైదరాబాద్‌లో టీపీసీ 'ప్రో ఎక్స్' అల్ట్రా ప్రీమియం డిజిటల్ ఎక్స్‌ప్రెస్ సేవలు ప్రారంభం




**మేడ్చల్, మే 1 (ప్రజాజ్యోతి):** దేశంలోని ప్రముఖ లాజిస్టిక్స్ సంస్థ ది ప్రొఫెషనల్ కొరియర్ తన కొత్త అల్ట్రా ప్రీమియం డిజిటల్ ఎక్స్‌ప్రెస్ సేవ 'ప్రో ఎక్స్' ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. దాదాపు 38 సంవత్సరాలుగా కొరియర్ అలాగే ఎక్స్‌ప్రెస్ లాజిస్టిక్స్ రంగంలో విశ్వసనీయ సేవలను అందిస్తున్న టీపీసీ, దేశవ్యాప్తంగా విస్తృత నెట్‌వర్క్‌తో వ్యాపారాలు సహా వ్యక్తులను కలుపుతూ ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిందని ఆ సంస్థ ప్రతినిధులు అన్నారు. కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా వేగవంతమైన, భద్రమైన మరియు సమర్థవంతమైన డెలివరీ సేవలను అందించాలనే లక్ష్యంతో టీపీసీ కొత్త సేవలను విస్తరిస్తోంది. ఇప్పటికే ప్రీమియం లాజిస్టిక్స్ విభాగంలో 'ప్రో ప్రీమియం' సేవలను అందిస్తున్న సంస్థ, ఇప్పుడు మరింత అధునాతన సాంకేతికతతో 'ప్రో ఎక్స్' సేవను ప్రవేశపెడుతోంది. ఈ కొత్త సేవ ద్వారా రియల్‌టైమ్ ట్రాకింగ్, తక్షణ షిప్‌మెంట్ అప్డేట్స్, పూర్తి డిజిటల్ యాక్సెస్, మెరుగైన మానిటరింగ్ మరియు వేగవంతమైన డెలివరీ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. సమయపాలన, భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ వ్యాపార సంస్థలు మరియు వ్యక్తులకు అధిక స్థాయి లాజిస్టిక్స్ సేవలు అందించడమే లక్ష్యంగా సంస్థ పేర్కొంది. ఈ సేవ అమలుకు సంబంధించి సంస్థ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మే 1, 2026న హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా మే 4, 2026 నుంచి 'ప్రో ఎక్స్' అధికారికంగా ప్రారంభం కానుంది. టీపీసీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ సేవ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో మరింత నాణ్యత, వేగం మరియు కస్టమర్ సంతృప్తిని అందిస్తూ సంస్థ తన నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందని పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

### - బోయిన్‌పల్లిలో మేడే వేడుకలు



**బోయిన్‌పల్లి, మే 1 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదేశాల మేరకు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అరవింద్ కిషోర్ నాయుడు అలియాస్ సన్నీ బాండ్ ఆధ్వర్యంలో జి హెచ్‌ఎంసి హెచ్ ఏ ఎల్ పార్క్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి, ప్రత్యేక బహుమతులు అందజేశారు. ప్రతిరోజూ తెల్లవారుజాము నుంచి ఎండా--వాన తేడా లేకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న కార్మికుల సేవలు అమూల్యమని అరవింద్ కిషోర్ నాయుడు పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు.నగరం శుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఎంతో అవసరమని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే అసలైన యోధులు వీరేనని ఆయన స్పష్టం చేశారు. మేడే రోజు కేవలం వేడుక మాత్రమే కాకుండా కార్మికుల త్యాగాలను గుర్తుచేసుకునే రోజు అని, వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే కార్మికులకు తగిన గౌరవం, భద్రతా పరికరాలు, మెరుగైన వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మెడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ కిరణ్ గౌడ్, ఓల్డ్ బోయిన్‌పల్లి సీనియర్ నాయకుడు శివ యాదవ్, జిల్లా కార్యదర్శి మొహమ్మద్ అక్తర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాయపాటి హరీష్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, తరుణ్ రాజ్, సంతోష్, ప్రమోద్, బండి విజయ్ కుమార్ (లడ్డు), అఖిల్ గౌడ్, రాజమోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో యువజన కార్యకర్తలు, సామాజిక సేవకులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు హాజరయ్యారు.మేడే వేడుకల సందర్భంగా కార్మికుల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



# మహనీయుల సిద్ధాంతాలే నేటితరానికి దిక్సూచి





- ప్రొఫెసర్ డా. కాశీం, జే.బీ. రాజు
- మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఘనంగా మహనీయుల జాతర

**చేవెళ్ల, మే 01(ప్రజా జ్యోతి):** మహనీయుల ఆశయాలు, సిద్ధాంతాలు నేటితరం యువతకు దిక్సూచిగా నిలవాలని దళితసేన జాతీయ అధ్యక్షులు జే.బీ. రాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. కాశీం, బసవ మహామనే ట్రస్ట్ అధ్యక్షులు డా. సిద్ధ రామేశ్వర్ శరణారు బెల్గాల్ పేర్కొన్నారు. మహనీయుల జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మహనీయుల జాతర కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహనీయుల జాతరను ఘనంగా నిర్వహించారు.
ముందుగా నిర్వహించిన మహనీయుల జాతర ర్యాలీని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీగా సాగుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా బసవేశ్వర విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేజీఆర్ గార్డెన్‌లో జరిగిన సభలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మహనీయులు తమ జీవితాలను త్యాగం చేసి సమాజానికి వెలుగుదారులు చూపించారని పేర్కొన్నారు. బుద్ధుడు క్రీస్తుపూర్వమే సమానత్వాన్ని బోధించాడని గుర్తుచేశారు. మహిళల విద్య కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులను ఇంగ్లండ్‌లోనే ఎదిరించారని తెలిపారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అనేక మంది మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, డాక్టర్లు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు అయ్యారని చెప్పారు. చదువు ద్వారానే జ్ఞానం వస్తుందని, రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను స్మరించారు. గ్రామీణ యువత మద్యం వంటి చెడు అలవాట్లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించాలని, బహుజన రాజ్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

**మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసి జయంతులు, వర్ధంతులు నిర్వహించడం మాత్రమే కాకుండా వారి ఆశయాలు, ఆలోచనలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ పామేన భీం భరత్, మహనీయుల కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంఛార్జీ దేశమొల్ల ఆంజనేయులు, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కల్యాణి యాదగిరి, సోలిపురం సుచిత బల్వంత్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, కృష్ణా నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీడి పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, ముడిమ్యాల సొసైటీ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, బీజేపీ యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, మహనీయుల కమిటీ వైస్ చైర్మన్లు మాచన్ పల్లి రామస్వామి, నరేందర్, కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపలి శ్రీనివాస్, ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘాల సభ్యులు, మేధావులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన సమాజాల నిర్మాణం

# రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్

**శేరిలింగంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి):** నరెడ్కో తెలంగాణ చాప్టర్, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టిసిసిఐ) యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ (యు-ఫెర్వాస్) సహకారంతో,29వ 2026 ఏప్రిల్ హైదరాబాద్‌లోని ఎఫ్‌టిసిసిఐ ప్రాంగణంలో గల కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఆడిటోరియంలో 'చట్టబద్ధమైన పునరుద్ధరణలు, భద్రతా నిబంధనల అనుసరణ,ఫెసిలిటీ మేనేజ్‌మెంట్'పై ఒక ప్రత్యేక వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనల అనుసరణ కార్యాచరణ విధానాలను బలోపేతం చేయడానికి,సురక్షితమైన నిర్మిత వాతావరణాలను ప్రోత్సహించడానికి జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,పరిశ్రమల నాయకులు, రెసిడెంట్ వెల్ఫేర్ సంఘాలు (ఆర్‌డబ్ల్యుఏలు), ఫెసిలిటీ మేనేజర్లు,న్యాయ, భద్రతా నిపుణులు పాల్గొన్నారు.
ఈ ఆచరణాత్మక సమావేశం, గృహ,వాణిజ్య ప్రాజెక్టుల భాగస్వాముల కోసం నియంత్రణపరమైన సంక్లిష్టతను ఆచరణీయమైన చర్యలుగా మార్చడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. చట్టపరమైన,ఆర్థిక, భద్రతాపరమైన నష్టాలను నివారించడానికి అవసరమైన చట్టబద్ధమైన ధృవీకరణలు,తప్పనిసరి పునరుద్ధరణలు, కార్యాచరణ బాధ్యతలపై స్పష్టమైన మార్గదర్శకత్వం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి లభించింది. తెలంగాణ సందర్భం ,ప్రాముఖ్యత హైదరాబాద్‌లో వేగవంతమైన పట్టణీకరణ, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ కార్యకలాపాల నేపథ్యంలో, నియంత్రణల



సమ్మతిని నిర్ధారించడం అత్యంత కీలకంగా మారింది. రాష్ట్రంలో బహుళ అంతస్తుల నివాస సముదాయాలు,గేటెడ్ లేఅవుట్‌లు,వాణిజ్య కేంద్రాలు గణనీయంగా పెరిగాయి.దీంతో, ఎప్పటికప్పుడు చట్టబద్ధమైన పునరుద్ధరణలు,భద్రతా నిబంధనలను పాటించడం అత్యవసరం అయ్యింది.అగ్నిమాపక భద్రతా అనుమతుల నుండి, ఎప్పటికప్పుడు లిఫ్ట్ నిర్వహణ, పర్యావరణ నిబంధనల అనుసరణ మరియు నిర్మాణ పరమైన తనిఖీల వరకు, లోపాలు జరిగితే జరిమానాలు, కార్యకలాపాల నిలిపివేతలు, ప్రాణాలకు ప్రమాదాలతో సహా తీవ్రమైన పరిణామాలు ఎదురవుతాయి. నరెడ్కో తెలంగాణ, ఎఫ్‌టిసిసిఐ మరియు యుఫెర్వాస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రత్యేకంగా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది వేగంగా మారుతున్న నియంత్రణల వాతావరణంలో నిబంధనల అనుసరణను నిర్ధారించడానికి అవసరమైన జ్ఞానంతో ఆర్ డబ్ల్యు ఏ లు మరియు ఫెసిలిటీ మేనేజర్‌లను శక్తివంతం చేయడమే కాకుండా, పట్టణ సమాజాలలో విపత్తు సంసిద్ధత, నిర్వహణ మరియు స్థిరత్వంను కూడా మెరుగుపరుస్తుంది.
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ....సామూహిక జీవనం అనేది సామూహిక బాధ్యత,నిరంతర భాగస్వామ్యంపైనే వృద్ధి చెందుతుంది. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లు ( ఆర్‌డబ్ల్యుఏలు) కేవలం ప్రారంభ ఉత్సాహానికే పరిమితం కాకుండా, భద్రతా వ్యవస్థల క్రమబద్ధమైన నిర్వహణ,పారదర్శక పాలన, ఉమ్మడి స్థలాలపై క్రియాశీల యాజమాన్యంపై దృష్టి పెట్టాలి.తమ సభ్యుల మధ్య డిజిటల్ స్వీయ-గణనను ప్రోత్సహించడం ద్వారా ప్రస్తుతం కొనసాగుతున్న జనగణనకు పూర్తి మద్దతు ఇవ్వాలని నేను నివాసి సంఘాలన్నింటినీ కోరుతున్నాను. మెరుగైన ప్రణాళిక, అభివృద్ధికి కచ్చితమైన సామాజిక గణాంకాలు అత్యంత కీలకం.మనమందరం కలిసి తెలంగాణలో మరింత సురక్షితమైన, బాధ్యతాయుతమైన మరియు దృఢమైన సమాజాలను నిర్మిద్దాం..అని అన్నారు.
నరెడ్కో తెలంగాణ అధ్యక్షులు కె. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... నరెడ్కో తెలంగాణ, ఎఫ్‌టిసిసిఐ మరియు యు-ఫెర్వాస్‌ల సహకారంతో, చట్టబద్ధమైన పునరుద్ధరణలు, భద్రతా నిబంధనల అనుసరణ,సమర్థవంతమైన రీతిలో సౌకర్యాల నిర్వహణపై ఆచరణాత్మక పరిజ్ఞానంతో ఆర్‌డబ్ల్యుఏలు,హౌసింగ్ సొసైటీలను శక్తివంతం చేయడానికి కట్టుబడి ఉంది.తెలంగాణ వ్యాప్తంగా సురక్షితమైన, మరింత పటిష్టమైన,చట్టబద్ధంగా నిబంధనలకు లోబడి ఉండే కమ్యూనిటీలను నిర్మించడంలో ఈ వర్క్‌షాప్ ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు.

## మేడే సందర్భంగా ఎం ఈ ఎస్ యూనియన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

దేశ సేవలో ఎం ఈ ఎస్ ఉద్యోగుల పాత్ర కీలకం -- కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం





**బోయిన్‌పల్లి, మే 1 (ప్రజా జ్యోతి):** మే డే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మిలట్రీ ఇంజినీరింగ్ సర్వీసెస్ యూనియన్ ఆధ్వర్యంలో మడ్‌ఫోర్ట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ దేశ సేవలో ఎం ఈ ఎస్ ఉద్యోగులు చేస్తున్న నిస్వార్థ కృషిని కొనియాడారు. దేశ రక్షణతో పాటు మౌలిక సదుపాయాల నిర్మాణంలో ఎం ఈ ఎస్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. తన తరపున ఎప్పుడైనా అవసరం వచ్చినప్పుడు ఎం ఈ ఎస్ ఉద్యోగులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. కార్మికుల శ్రమ, త్యాగాలను గుర్తిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎస్ జాతీయ నాయకులు రాజేష్ కుమార్ మీనా, రమేష్ చంద్ర మీనా, యూనియన్ నాయకులు పరశురామ్, రాజ్ కుమార్, వేణుగోపాల్, చారీ, కార్తీక్, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## పదవిలో ఉన్నా, లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

- అర్ధరాత్రి అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, మే 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ సొసైటీ పోస్ట్ ఆఫీస్ రోడ్ లో రూ.25 లక్షల జిహెచ్‌ఎంసి నిధులతో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో వేస్తున్న విడిసిసి రోడ్డు పనులను అర్ధరాత్రి కాలనీవాసులతో కలిసి పనుల నాణ్యతను మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కాలనీవాసుల కోరిక మేరకు వీడిసి, ఒడిసిసి రోడ్డును వేయడం జరిగిందని అన్నారు. లో ప్రెషర్ సమస్యను మీరు నా దృష్టికి తీసుకొచ్చారని, అతి త్వరలో ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పదవిలో ఉన్న పదవిలో లేకున్నా పదవిలో ఉన్న పదవీకాలం పూర్తయిన ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటారని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, గట్ల శేఖర్, కుక్కల రాము, సాయినాథ్ గౌడ్, సురేందర్, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## "విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు.. ఫలితాలకు భయపడొద్దు

ఓటమి అనేది జీవితం ముగింపు కాదు...అది మరో విజయానికి తొలి మెట్టు

విద్యార్థులకు బాలానగర్ సీఐ నరసింహారాజు మనోధర్యం"



**బాలానగర్, మే 01 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూసిన పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. అయితే, ఈ ఫలితాల వేళ విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనను దూరం చేసేందుకు, వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు బాలానగర్ సీఐ నర్సింహారాజు వినూత్నంగా స్పందించారు. బాలానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫెయిలైన విద్యార్థులతో సీఐ ముఖాముఖి మాట్లాడారు. పరీక్ష కేవలం ఒక ప్రక్రియ మాత్రమే.. "పరీక్షా ఫలితం మీ సామర్థ్యాన్ని ఆ క్షణానికి మాత్రమే అంచనా వేస్తుంది. అది మీ వ్యక్తిత్వాన్నో, భవిష్యత్తునో నిర్ణయించలేదు" అని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కెరటం నాకు ఆదర్శం.. అది లేచి పడుతున్నందుకు కాదు, పడినా తిరిగి లేస్తున్నందుకు" అంటూ విద్యార్థుల్లో పోరాట పటిమను రగిల్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల బాధ్యతను గుర్తు చేస్తూ సీఐ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. "పిల్లల మార్కులను మీ పరువు ప్రతిష్టలతో ముడిపెట్టకండి. పక్కింటి వారితో, బంధువుల పిల్లలతో పోల్చి వారిపై ఒత్తిడి పెంచవద్దు. పిల్లల ప్రతిభను గుర్తించి, వారికి అండగా నిలవాల్సిన సమయం ఇదని అన్నారు. ఓటమి అనేది జీవితం ముగింపు కాదు, అది మరో విజయానికి తొలి పాఠం" అని సీఐ పిలుపునిచ్చారు. చదువులో వెనుకబడిన వారు సైతం ఇతర రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన సందర్భాలను ఉదాహరణగా చూపిస్తూ, విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## హస్మత్‌పేట్‌లో వృద్ధుడు అదృశ్యం



**అల్వాల్, మే 1 (ప్రజా జ్యోతి):** అల్వాల్ పరిధిలోని హస్మత్‌పేట్ ప్రాంతంలో నివసిస్తున్న ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, హుస్సేన్ ఖాన్ (75) అనే వృద్ధుడు గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. హుస్సేన్ ఖాన్ తండ్రి లేట్ షైబలి ఖాన్. ఆయన హస్మత్‌పేట్ హరిజన్ బస్తీలోని హౌస్ నెంబర్ 9-3-5/5/1లో నివసిస్తున్నారు. సాధారణంగా బయటకు వెళ్లినప్పుడు త్వరగా ఇంటికి చేరుకునే ఆయన, ఈసారి ఆలస్యమవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే బంధువులు, పరిచయస్తుల వద్ద విచారణ చేసినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. హుస్సేన్ ఖాన్ గురించి ఏవైనా సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. కుటుంబ సభ్యులు కూడా ఆయన త్వరగా క్షేమంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నారు.

## పిజెఆర్ అచీవ్‌మెంట్ అవార్డు లను ప్రకటించిన మంత్రి వి.వి. వెంకటస్వామి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న విజయారెడ్డి, రాములు నాయక్

**సోమాజిగూడ,మే1(ప్రజాజ్యోతి) :** "మే" డే సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన వేడుకలలో భాగంగా కార్మికులకు మరియు పి.జె.ఆర్ (పి. జనార్ధన్ రెడ్డి) అభిమానులకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక శాఖ మంత్రి వి.వి. వెంకటస్వామి ఒక కీలక ప్రకటన చేశారు. పి.జె.ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు లను ప్రధానం చేయనున్నామని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన పి.జె.ఆర్ స్మారకార్థం, వచ్చే ఏడాది నుండి ప్రతిభ కనబరిచిన కార్మికులకు పి.జె.ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం పట్ల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ సభవత్ రాములు నాయక్ మరియు పి.జె.ఆర్ కుమార్తె విజయ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, పి.జె.ఆర్ శ్రమను, పోరాటాన్ని గుర్తించినందుకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన నేత పేరు మీద అవార్డును ప్రకటించడం, క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులకు గొప్ప ప్రోత్సాహాన్నిస్తుందని వారు పేర్కొన్నారు.

## కార్మిక చట్టాల రద్దు ఆలోచనను విరమించాలి -- సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి

బోయిన్‌పల్లి మార్కెట్‌లో ఘనంగా మేడే వేడుకలు -- భారీ ర్యాలీ నిర్వహణ



**బోయిన్ పల్లి, మే 1.(ప్రజా జ్యోతి):** కార్మిక చట్టాలను రద్దు చేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకుడు చాడ వెంకటరెడ్డి హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మిక వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేశారు.మేడే సందర్భంగా బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి బోయిన్‌పల్లి మార్కెట్ వరకు భారీ మేడే ర్యాలీ నిర్వహించారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల పరిరక్షణకు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల హక్కులు, చట్టాలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నేతలు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం శ్రమ దోపిడి చేస్తూ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యతేనని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల సాధన, వారి అభ్యున్నతికి ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు.అదేవిధంగా, పంట చేతికొచ్చిన రైతులు మిల్లుల వద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, పాత విధానాన్ని అనుసరించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# బాలానగర్ పారిశ్రామిక వాడలో రెపరెపలాడిన ఎర్ర జెండా




**బాలానగర్, మే 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక వాడ లలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండాలు ఎగరావేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ సీనియర్ నాయకులు కామ్రేడ్ బిన్ సుదర్శన్, సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం అమరులైన కార్మికుల స్పూర్తితో పోరాటాలు నిర్వహిస్తాం అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసే 4లేబర్ కోడ్ లను తెచ్చింది వాటిని నిలిపి వెయ్యాలి. యాజమాన్యాల శ్రేయాస్ లే ముఖ్యం అనేలా ఉంది, కార్మికుల గోస నీకు కనబడటం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8గం. ల పని ని రద్దు చేసి 12,14,16 గం. పని చెయ్యాలని చట్టం తేవడం దుర్మార్గం అని అన్నారు. దేశం లో యుద్ధం పేరు తో దగా చేస్తుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని హెచ్చరించారు. మే డే సందర్భంగా దేశ ప్రజలకు గ్యాస్ ధరలు పెంచారు, రేపో మాపో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారు, దేశం లోని కార్మిక ప్రజలను వ్యవసాయ కూలీలను రోడ్ పాలు చేస్తుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. కార్మిక ప్రజలకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రష్యా తో ఇండియా కృడ్ అయిల్ ఎక్కువ మొత్తం లో తెచ్చుకోవాలి అని అన్నారు. దేశం లో ఆర్థిక సంక్షోభం వైపు వెళ్తుంది అని, దేశాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తిరోగమానం వైపు నడిపిస్తుంది అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ అడుగు లో మడుగులు వేస్తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు ఏమి చెయ్యకపోవడం ఏంటి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష పార్టీ లను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు ఎం. శంకర్, ఏ. విజయ, పి. శంకర్, చైతన్య, సబియా, మంజుల, బి. రాము, హరి కృష్ణ, అంజి, మల్లేష్, యాదవ రెడ్డి, రాజు, నాగేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయానికి శ్రీ గరుడ హనుమద్ మూర్తుల స్థాపనతో మరింత వైభవం





- శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి
- 440 ఏళ్ల చరిత్ర గల పురాతన ఆలయం అందరి సహకారం తో పునర్నిర్మించుకున్నాం
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి గ్రామం లో గల రామాలయానికి శ్రీ గరుడ హనుమద్ మూర్తుల స్థాపనతో మరింత వైభవం సంతరించుకుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి రామాలయం వద్ద శ్రీ గరుడ హనుమద్ మూర్తులు స్థాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శాంతి పాఠం, మూలమంత్ర హవనాలు, మహా పూర్ణాహుతి అనంతరం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారిచే శ్రీ గరుడ, హనుమద్ మూర్తులు లకు కుంభ ప్రోక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ ఈ కూకట్ పల్లి రామాలయం శ్రీ గరుడ హనుమద్ మూర్తుల స్థాపనతో మరింత వైభవం సంతరించుకుందని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులకు, ఆలయ కమిటీ సభ్యులకు, ప్రజలకు మంగళ శాసనాలు అందించారు. అలాగే రాముల వారి వైభవం శ్రీ గరుడ, హనుమద్ మూర్తులు దేవాలయం ముందు ఎందుకు ఉన్నారో అన్న ఇతివృత్తాన్ని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 440 ఏళ్ల చరిత్ర గల పురాతన ఆలయం అందరి సహకారం తో పునర్నిర్మించుకుని నేడు27 అడుగుల ఏకశిలా శ్రీ గరుడ, హనుమద్ మూర్తులు స్థాపన మహోత్సవ కార్యక్రమం చిన్న జీయర్ స్వామి వారిచే అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నామని తెలిపారు. 22వ తేదీ నుంచి ఆలయం వద్ద యజ్ఞాలు, యాగాలు చేసుకుని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారిచే కుంభ ప్రోక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది అని అన్నారు. భక్తులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆ సీత రామచంద్రులు ఆశీస్సులు పొందారని, అలాగే ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాల తో, పల్లెలు పాడిపంటలతో కళకళలాడుతూ, విద్యార్థులు అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆ సీతా రామచంద్రులు ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం, ఆ సీతారామ చంద్రుల కళ్యాణం, పట్టాభిషేకం, అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, రామాలయ మాజీ చైర్మన్ నాయినేని శ్రీనివాస రావు (తులసి రావు), మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, పగుడాల బాబురావు, ఆవుల రవీందర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నాయినేని సూర్యారావు, తూముకుంట మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర ఎంతో కీలకం

- శ్రమజీవుల కష్టానికి గౌరవం తెలిపే పవిత్రమైన రోజే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం
- జనసేన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** శ్రమజీవుల కష్టానికి గౌరవం తెలిపే పవిత్ర దినమైన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా శుక్రవారం మోతీనగర్ లోని ఎస్బిఐ బిల్డింగ్ ఎదురుగా "ఈ- సేవ" కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం జనసేన నాయకుడు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జిహెచ్ఎంసి కార్మికులను సత్కరించారు. వారి సేవలను గుర్తిస్తూ చీరలు, పండ్లు పంపిణీ చేసి కార్మికుల పట్ల తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ప్రత్యేక అతిథులుగా డ్రైవ్ వ్యవస్థాపక ప్రధాన కార్య నిర్వాహకులు పర్చూరు వెంకటరావు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ వెంకట దాసు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ,"దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర ఎంతో కీలకం. శ్రమజీవుల కష్టానికి గౌరవం ఇవ్వడం మన ప్రతి ఒక్కరి బాధ్యత. మేడే అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, కార్మికుల హక్కులు, గౌరవం, సమానత్వం కోసం పోరాటానికి గుర్తుఅని అన్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కలిగినీడి ప్రసాద్, పోలెబోయిన శ్రీనివాస్, సుబ్బారావు, పడాల ప్రసాద్, శేషు కుమారి, సాయి ప్రియ, సాయి వాసవి, మండల కాళేశ్వరరావు, ఎనుముల రాంబాబు, చలమశెట్టి విశ్వేశ్వరరావు, పి. సైదులు, పి.కృష్ణ చౌదరి, కే సుదర్శన్ రెడ్డి, రావుల సీనయ్య చారి, కే రమణ చారి, పి. మోహన్ ముదిరాజ్, కే. మల్లేష్ గౌడ్, పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

- బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపు
- ప్రిపరేషన్ లో భాగంగా శుక్రవారంబాలంరాయిలో ఇంటింటి ప్రచారం, బైక్ ర్యాలీ
- ఉత్సాహంగా పాల్గొన్న స్థానికులు, యువత

**శేరిలింగంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ పరిధి మహేంద్రహిల్స్ లోని పహాడీ హనుమాన్ టెంపుల్ లో ఈ నెల 3న నిర్వహించబోతున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం బాలంరాయి సొసైటీలో స్థానికులతో కలిసి ఇంటింటి ప్రచారం,బైక్ ర్యాలీని ఆయన నిర్వహించారు. యువకులతో కలిసి బైక్ నడిపారు. హిందూ సమ్మేళనంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కాషాయ, భజ్ రంగ్ దళ్ జెండాలు పట్టుకుని ఈ ర్యాలీలో పాల్గొన్న స్థానికులు, యువత జై శ్రీరాం నినాదాలతో హోరెత్తించారు.



# మే డే స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలి

**- నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు చేయాలి**

**- ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు రామస్వామి**

**చేవెళ్ల, మే 01(ప్రజా జ్యోతి):** మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కే.రామస్వామి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేవెళ్లలోని భూపోరాట కేంద్రంలో గురువారం నిర్వహించిన 141వ మే డే ఉత్సవాలు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న కే.రామస్వామి పాల్గొని ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. ప్రపంచీకరణ పేరుతో కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఎర్రజెండా కింద ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి ఆపో్క



విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, గ్రాట్యుటీ వంటి హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌ల స్థానంలో పాత 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, పెంటయ్య, యాదయ్య, వెంకటమ్మ, నరసయ్య, లలిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఋ

# భారత క్రీడల భవిష్యత్తుపై సింపోజియం నిర్వహించిన చారిత్రాత్మక చర్చ





**- తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ తొలి గౌరవ డాక్టరేట్‌ను అభినవ్ బింద్రాకు ప్రదానం చేస్తాం జయేశ్ రంజన్**

**శేరిలింగంపల్లి,మే 01 (ప్రజాజ్యోతి):** ఆలోచనలు మరియు నాయకత్వానికి వేదికగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు చెందిన సింపోజియం సంస్థ తన రెండవ ప్రధాన సమావేశం బియాండ్ ది గేమ్ ది బిజినెస్ ఆఫ్ అథ్లెటిక్ ఎక్సలెన్స్ ను గురువారం రాత్రి మాధాపూర్‌లోని క్వోరం వేదికగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో క్రీడలు,ప్రజా విధానాలు,పరిపాలన, మీడియా,పరిశ్రమల రంగాలకు చెందిన భారతదేశంలోని అత్యంత గౌరవనీయులైన ప్రముఖులు పాల్గొని ఉన్నత స్థాయి చర్చలు,ఆలోచనల మార్పిడి జరిపారు. గిరీష్ మల్పానీ స్థాపించిన ఈ వేదికకు జయేశ్ రంజన్ ఐఏఎస్ సహ వ్యవస్థాపకులు. ప్రభుత్వ, వ్యాపార,విద్యా,ప్రజా జీవన రంగాలకు చెందిన నాయకులు భారత భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలపై అర్థవంతమైన అంతరరంగ సంభాషణలు జరపడానికి సింపోజియం ఒక నిరంతర మేధో వేదికగా రూపుదిద్దుకుంది. ఈ సమావేశంలో ప్రముఖులైన ప్యానెల్ సభ్యులు పాల్గొన్నారు. అభినవ్ బింద్రా భారతదేశపు తొలి వ్యక్తిగత ఒలింపిక్ స్వర్ణ పతక విజేత,అభినవ్ బింద్రా ఫౌండేషన్ స్థాపకుడు, కల్నల్ నచ్చత్తర్ సింగ్ జోహల్ టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ సీఈఓ,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బోరియా మజుందార్ ప్రముఖ క్రీడా చరిత్రకారుడు, రచయిత, జర్నలిస్టు,మందిరా బేడి నటి, వ్యాఖ్యాత, క్రీడలు,ఫిట్‌నెస్‌కు మద్దతుదారు. ఈ చర్చను తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,సింపోజియం సహ వ్యవస్థాపకుడు జయేశ్ రంజన్ ఐఏఎస్ సమన్వయం చేశారు. భారతదేశంలో ప్రపంచ స్థాయి క్రీడా వ్యవస్థలను నిర్మించడానికి అవసరమైన అంశాలపై ఈ సాయంత్రం లోతైన చర్చ జరిగింది. గ్రామీణ స్థాయి ప్రతిభాభివృద్ధి,విధాన రూపకల్పన, సంస్థాగత మద్దతు,మౌలిక వసతులు, ప్రైవేట్ పెట్టుబడులు, స్పోర్ట్స్ సైన్స్, క్రీడాకారుల సంక్షేమం క్రీడల వ్యాపార విస్తరణ వంటి అంశాలు ప్రధానంగా చర్చించబడ్డాయి.

కార్యక్రమంలో ఒక ముఖ్యమైన ప్రకటన చేస్తూ, ప్రతిపాదిత తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రదానం చేసే తొలి గౌరవ డాక్టరేట్‌ను అభినవ్ బింద్రాకు అందజేస్తామని జయేశ్ రంజన్ వెల్లడించారు. కార్యక్రమం ప్రారంభంలో యాంకర్ పొరపాటున అభినవ్ బింద్రాను డాక్టర్ అని సంబోధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు. త్వరలో దాన్ని నిజం చేస్తాం. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం ఎప్పుడు జరిగినా,తొలి గౌరవ డాక్టరేట్‌ను అభినవ్ బింద్రాకే ప్రదానం చేస్తామని ఆయన ప్రకటించారు. అభినవ్ బింద్రా తన ఎలైట్ స్పోర్ట్స్, హై-పర్ఫార్మెన్స్ వ్యవస్థల ప్రయాణం గురించి మాట్లాడుతూ... క్రీడలు పతకాలు,విజయాలకంటే ఎంతో గొప్ప జీవన పాఠాలు నేర్పుతాయని పేర్కొన్నారు. క్రీడలు నాకు నన్ను నేను గౌరవించుకోవడం నేర్పాయి, అని బింద్రా అన్నారు. గ్రామీణ యువత,పిల్లలు ముఖ్యంగా క్రీడల్లో పాల్గొనాలని ప్రోత్సహిస్తూ, క్రమశిక్షణ, మానసిక ధైర్యం, క్రీడలను జీవన విధానంగా స్వీకరించడం ఎంత ముఖ్యమో వివరించారు తదుపరి దశాబ్దం క్రీడల దశాబ్దం అవుతుంది. క్రీడలను గ్రామీణ స్థాయి నుంచే నిర్మించాలి. పాఠశాల స్థాయిలో షూటింగ్ ప్రవేశపెట్టినప్పటి నుంచి మరింత మంది యువత ఈ క్రీడను స్వీకరిస్తున్నారు. ప్రస్తుతం క్రీడా మౌలిక సదుపాయాలు,క్రీడాకారుల అభివృద్ధిపై భారీ పెట్టుబడులు వస్తున్నాయి,అని ఆయన తెలిపారు.

# ఆయుష్ మంత్రిత్వశాఖ 50 రోజుల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- యోగా మహోత్సవానికి రేపటి నుంచే తెలంగాణ సన్నద్ధం**

అత్యధిక యోగాభ్యాసకులతో భుజంగాసనం ద్వారా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదుకు చారిత్రక ప్రయత్నం కన్హా శాంతి వనం, ఏప్రిల్ 30, 2026 కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా సంస్థ (ఎండీఎన్ఐవై) 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి (ఐడీవై-2026) సిద్ధమవుతోంది. ఈ మేరకు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలోగల కన్హా శాంతి వనంలో 2026 మే 2 నుంచి 50 రోజులపాటు యోగా మహోత్సవ్-2026’కు శ్రీకారం చుడుతుంది. హైదరాబాద్ సమీపంలోని ప్రపంచ ప్రసిద్ధ ‘హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ సెంటర్’కు నెలవైన కన్హా శాంతి వనంలోని ప్రశాంత ప్రాంగణం మహా క్రతువుకు ఆతిథ్యం ఇస్తుంది. ఈ కార్యక్రమం రేపు ఉదయం 6:00 గంటల నుంచి ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక యోగా విధివిధానాలు (సీవైపీ) అనుసరించే ఔత్సాహిక యోగాభ్యాసకులు ఈ మహా యజ్ఞంలో భారీగా పాల్గొంటారని అంచనా. ఔత్సాహికులందరూ సామూహికంగా భుజంగాసన భంగిమను ప్రదర్శించడం ఈ కార్యక్రమ ప్రధాన ఆకర్షణ. ఐడీవై’నాడు ఈ ప్రదర్శన ద్వారా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించే చారిత్రక ప్రయత్నంలో భాగంగా వీరంతా 2వ తేదీనుంచి ఏకకాలంలో సమన్వయంతో సాధన చేస్తారు.




కేంద్ర బొగ్గు-గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర ఆయుష్ శాఖ (స్వతంత్ర బాధ్యతగల), ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖల సహాయ మంత్రి శ ప్రతాపరావు జాదవ్ సహా హార్ట్‌ఫుల్‌నెస్ అధ్యక్షులు కమలేష్ డి.పటేల్ (దాజీ) ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రతాప రావు జాదవ్ యోగా మహోత్సవం గురించి వివరిస్తూ- రాబోయే 50 రోజుల ఈ ప్రస్థానాన్ని ఒక శక్తిమంతమైన సామూహిక సంకల్పంగా మలచుకోవాలని ప్రతి ఒక్కరికీ నా వినతి. యోగాభ్యాసాన్ని ఒక్క రోజుకే పరిమితం చేయరాదు... దైనందిన జీవనంలో అనుక్షణం మన ప్రతి శ్వాసలోనూ దాన్నొక భాగం చేసుకోవాలి. ఆరోగ్యకర కాయం,ప్రశాంత చిత్తం, శక్తియుత-సుసంపన్న భారత్‌ను సాకారం చేసే దిశగా మనమంతా సమష్టిగా ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటెచా, సంయుక్త కార్యదర్శి మోనాలిసా దాష్ సహా ఆ విభాగంలోని సీనియర్ అధికారులు, యోగా గురువులు సహా ఆయుష్ విధానాలను అనుసరించే ఆధునిక వైద్య నిపుణులు, దేశవ్యాప్తంగాగల యోగాభ్యాసకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## హైదరాబాద్ (సోమాజిగూడ) ప్రెస్ క్లబ్‌లో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

**సోమాజిగూడ,మే1(ప్రజాజ్యోతి) :** ఎండాకాలంలో చిన్నారులకు ఆహ్లాదం, ఆనందం అందిస్తూ వారిలో ఉత్సాహం నింపేందుకు ప్రెస్ క్లబ్ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్) నడుం బిగించాయి. ప్రెస్ క్లబ్, శాట్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు జరగనున్నాయి. ఈనెల 6 నుంచి జూన్ 6 వరకు సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు చెస్, క్యారమ్, యోగా, జుంబా విభాగాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టుల పిల్లలతో సహా చుట్టుపక్కల చిన్నారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. ఆసక్తి ఉన్నవాళ్లు ఈనెల 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఎంట్రీలు (ఫోన్: 8374452215) నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య 8374452215 ఫోన్ నంబరులో సంప్రందించాలి

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు మరియు కాలిపర్ల అందజేత

**- అందించనున్న నారాయణ సేవా సంస్థాన్**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నారాయణ సేవా సంస్థాన్ ప్రతినిధులు

**సోమాజిగూడ,మే1(ప్రజాజ్యోతి) :** నారాయణ సేవా సంస్థాన్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మే 3న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో భారీ ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో ముందుగా ఎంపికైన 745 మంది దివ్యాంగులకు మొత్తం 815 నారాయణ మాడ్యులర్ కృత్రిమ అవయవాలు, కాలిపర్లు ఉచితంగా అందించనున్నారు. సీఎస్ఆర్ భాగస్వాములతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు అవయవాల అమరికతో పాటు, వాటి వినియోగంపై శిక్షణ కూడా ఇస్తారు. ఈ శిబిరం ద్వారా దివ్యాంగులకు స్వావలంబన, ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యమని సంస్థ ప్రతినిధులు, తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ మాట్లాడుతూ, “దివ్యాంగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నాం. అవసరమైన ప్రతి ఒక్కరికీ కృత్రిమ అవయవాలు అందించి, వారు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం మా ముఖ్య లక్ష్యం” అని తెలిపారు. సంస్థ పేట్రన్ అల్కా చౌదరి మాట్లాడుతూ, “ఇలాంటి శిబిరాలు దివ్యాంగుల జీవితాల్లో కొత్త ఆశను నింపుతాయి. వారికి స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని కల్పించడం మా ధ్యేయం” అని పేర్కొన్నారు. హైదరాబాద్ ఆశ్రమం హెడ్ మహేంద్ర సింగ్ రావత్ మాట్లాడుతూ, “హైదరాబాద్లో ఈ శిబిరాన్ని నిర్వహించడం గర్వంగా ఉంది. లబ్ధిదారులకు ఉత్తమ సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాము” అని తెలిపారు. శిబిర ఇన్చార్జ్ హరి ప్రసాద్ లడ్డా మాట్లాడుతూ, “లబ్ధిదారుల ఎంపిక నుండి అవయవాల అమరిక వరకు ప్రతిదీ నిపుణుల పర్యవేక్షణలో జరుగుతుంది. వారికి సరైన శిక్షణ కూడా అందిస్తాము” అని చెప్పారు

## పుట్టినరోజు సందర్భంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

**భక్తిశ్రద్ధలతో ఆలయ దర్శనం చేసిన మాజీ కార్పొరేటర్ కుటుంబం**



**బోయిన్‌పల్లి, మే 1.(ప్రజా జ్యోతి):** మేడే సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కుటుంబ సభ్యులు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముద్దం మహేష్ కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి టెంపుల్ ను సందర్శించి స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు, దీవెనలు పొందారు. కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజల్లో నిమగ్నమయ్యారు. మహేష్ కుమార్ యాదవ్ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయ దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతుందని తెలిపారు.

## నిరంతర ప్రోత్సాహమే పిల్లల అభివృద్ధికి దోహదం

**- ఎదుగుదల లేని పిల్లలపై తల్లిదండ్రులకు అవగాహన**

**- పీహెచ్సీలో పిల్లల భద్రత వారోత్సవాలు**



**యాచారం, మే 01 (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఇబ్రహీంపట్నం ఐసిడిఎస్ సిడిపిఓ వినితాదేవి, వైద్యాధికారి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల భద్రత వారోత్సవాలు నిర్వహించారు. మానసిక, శారీరక ఎదుగుదల లేని ఆరేళ్ల లోపు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు.. పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి అభివృద్ధికి అవసరమైన తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు చేశారు. మానసిక శారీరక ఎదుగుదల లేని పిల్లల పట్ల ఆదరాభిమానాలు చాలా ముఖ్యమని వారి పట్ల అమితమైన ప్రేమ, నిరంతరం ప్రోత్సాహం వల్ల వారి అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఎదుగుదల లోపం ఉన్న పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. సూపర్వైజర్లు తులసి, కల్పన, సరళ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com